https://vijayamdaily.com

# విజయం


అక్షర సమరానికి నాంది..

పేజీలు : 8

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

శుక్రవారం / అక్టోబర్ 21 / 2022

https://vijayamdaily.com









## జిల్లాలో బాణాసంచా

# అక్రమ నిల్వలు..

- అక్రమాలు కోకొల్లలు..గోదాముల్లో నిల్వలు
- సరుకు చూపేది రూ.వేలల్లో...రవాణా చేసేది రూ. లక్షల్లో
- కోట్లలో వ్యాపారం.. జేబులు నింపుకుంటున్న వ్యాపారులు
- ఏళ్ళు తరబడి అక్రమ వ్యాపారం..
- కనిపించని తనిఖీలు..అంతా వారి కన్నసన్నల్లోనే..

దీపావళి పండుగ రానే వచ్చింది... మస్తుగా టపాసులు కాల్చే సమయం అసన్నమైంది.. చిన్నోళ్ల నుంచి పెద్దోళ్ల వరకు మస్తుమస్తుగా టపాసులు కాల్చుతు సంబురం చేసే రోజు అతి కొద్ది రోజుల్లోనే ఉంది.. ఈ పండుగంటే అందరికి మస్తు ఇష్టం.. గేందుకంటే.. కులమత బేదాలు లేకుంటా.. చిన్న,పెద్ద తేడా లేకుంట సంబురంగా చేసుకునే పండుగ ఇదే.. ప్రతి ఇంటిముంగుట టపాసులు కాల్చుడు..పోరగాండ్లు ఉరుకుకుంటా ఉల్లిగడ్డ బాంబులేసుడు, ఆడపిల్లలు చుట్టుగుండ్రంగా తిప్పే తారాసువ్వలు కాల్చుడు.. ఒకలమీద ఒకల వైపు తిప్పుకుంటా ఎచ్చిడి చేసుడు, అప్పలు తినుకుంట కుటుంబ సభ్యులతో సంబురపడుట గి పండుగ దినానే గిది సాధ్యం.. అందుకే దీపావళి అంటే అందరికి మస్తు సంబురం.. గీ సంబురాన్ని కొందరు వ్యాపారులు మస్తు దంకి చేస్తున్నరు.. టపాసుల యాపారంలో పైసా వసూళ్లు చేస్తున్నరు.. అక్రమ యాపారం చేస్తూ అటు సర్కారోళ్లకు.. గిటు పోరగాండ్ల జేబులకు చిల్లులు పెడుతున్నరు.. వస్తువేమో పావలా అయితే..రూపాయపావులకు అమ్ముతున్నరు.. గింతంతా ఎవలికి తెలియదని కాదు.. మస్తు పైసలు మూటచెప్పంగానే సర్కారు నౌకరోళ్లు గమ్మున ఉంటున్నరనే ప్రచారం బయట వినిపిస్తుండే.. గిదేంది సారూ అని అడిగితే నీ సంగతి అయిపాయే..? మరీ సర్కార్ పెద్ద సార్లు గేలా ఈ అక్రమార్కుల సంగతి చూత్తరో..?ఏమో..? దీపావళి ముంగట అక్రమార్కుల యాపారంపై 'విజయం' దినపత్రిక ప్రత్యేక కథనం.

➤ వివరాలు 02లో..

## కబడ్డీ ఆడుదామా....

# అయితే ఖమ్మం రండీ..

- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన సందర్భంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు
- పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి 31 వరకు నిర్వహణ
- పురుషులు, మహిళల విభాగంలో ఖమ్మంలో కబడ్డీ
- బాలబాలికలకు కొత్తగూడెంలో వాలీబాల్
- ఇరు పోటీలలో విజేతలకు మొదటి బహుమతి రూ. లక్ష
- పోస్టర్, ప్రోమోలను ఆవిష్కరించిన పీఎస్ఆర్ ట్రస్ట్ బాధ్యులు మువ్వా, బొర్రా, తుళ్లూరి



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 20(విజయంన్యూస్):** ఈనెల 28న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పీఎస్ఆర్ (పొంగులేటి స్వరాజ్యం రాఘవరెడ్డి) ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ బాధ్యులు మువ్వా విజయ బాబు, బొర్రా రాజశేఖర్, తుళ్లూరి బ్రహ్మయ్య, సూతకాని జైపాల్ తెలిపారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పీఎస్ఆర్ ఛాంపియన్షిప్ ట్రోఫీ పేరుతో 28 నుంచి 31 వరకు ఖమ్మంలో కబడ్డీ, కొత్తగూడెంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలకు హాజరయ్యే

- మిగతా 3లో

## జోరుగా

# మట్టి దందా

- ఖమ్మం రూరల్ మండలంలో పట్టపగలే మట్టి రవాణా
- పర్మిషన్ ఒక చోట.. తోలకాలు మరో చోట...
- నేషనల్ హైవేకు తోలాల్సిన మట్టి..వెంచర్లకు పక్కదారి...
- ప్రైవేట్ వెంచర్లకు అక్రమరవాణా చేస్తున్న వ్యాపారులు
- 'విజయం' నిఘాలో బట్టబయలైన అక్రమవ్యాపారం



(ఖమ్మం నిఘా విభాగం-విజయంన్యూస్):

సందు దొరికితే చాలు సంకనేక్కుతరనే సామేత విన్నారు కదా..? నిజంగా అదే సామెతను పోలి ఉంది అక్రమార్కుల పరిస్థితి.. జాతీయ రహదారికి మట్టి కొరత ఉందనే ఆలోచనతో అధికారులు గుట్టలను తవ్వే అనుమితినిస్తే.. సందు దొరికింది కదా..? అని కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వెంచర్లకు మట్టిని రవాణా చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.. ప్రకతిని కాపాడాల్సిన అధికారులు హైవే రోడ్డు నిర్మాణం కోసమంటూ ప్రకతిని నాశనం చేస్తూ మట్టి తవ్వకాలకు అనుమతులిచ్చారు.. అయితే అనుమతి తీసుకునేది కూసింత అయితే.. దండుకునేది కొండంత అన్నట్లుగా ఉంది అక్కడ పరిస్థితి.. కాంట్రాక్టర్లు అక్రమార్జన కోసం అడ్డదారులు తొక్కుతూ పట్టపగలే యదేచ్ఛగా మట్టిని అడ్డదారిలో బయటకు పంపిస్తున్నారు. ప్రైవేట్ వెంచర్లకు మట్టిని తరలిస్తున్న అందినకాడికి దండుకుంటున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికి నిమ్మకు నిరేత్తనట్లుగా వ్యహరిస్తున్నట్లు తెలుస్తోంది.. ఫలితంగా ఖమ్మంరూరల్ మండలంలో మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతోంది. విజయం పత్రిక ప్రతినిధులు నిఘా నేత్రానికి అక్రమార్కుల వ్యవహారం బట్టబయలైందనే చెప్పాలి..
మట్టి దందాపై విజయం పత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం.

➤ వివరాలు 02లో..

vijayam_daily
vijayam_telugu
vijayam_news
విజయం

# జోరుగా మట్టి దందా

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం-సూర్యపేట జాతీయ రహదారి నిర్మాణం పనులు వేగ వంతంగా జరుగుతున్నాయి. అక్టోబర్లోనే రహదారి ప్రారంభోత్సవం ఉండగా, ఇప్పటి వరకు కొన్ని చోట్ల పనులు పూర్తి కాలేదు. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద వంతెన పనులు, మైనర్ రిపేర్లు,చిన్నచిన్న పనులు పూర్తి కాలేదు. దీంతో ప్రభుత్వం నుంచి తీవ్ర ఒత్తిడి మేరకు కాంట్రాక్టర్లు అధికారులకు విన్నవించారు. మట్టి లేకపోవడం వల్ల పనుల్లో జాప్యం జరుగుతుందని చెప్పడంతో జిల్లా ఉన్నతాధికారులు సమీప గ్రామాల్లోని ప్రభుత్వ భూములను ఎంపిక చేసి మట్టి తోలకాలకు అనుమతులిచ్చినట్లు తెలుస్తోంది. వాస్తవంగా కాంట్రాక్టర్ కచ్చితంగా ప్రైవేట్ భూములను కొనుగోలు చేసి అక్కడ మట్టి తవ్వకాలు చేయాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం పెరిగిన ధరలకు కాంట్రాక్టర్లు భయపడి కొనుగోలు చేయలేకపోవడంతో చేసేది లేక ప్రభుత్వ ఖాళీ భూములను, గుట్టలను కేటాయించారు. దీంతో కాంట్రాక్టర్లు ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల నుంచి ప్రభుత్వ భూముల్లో, గుట్టలను తవ్వి మట్టి తరలించారు. అందులో భాగంగానే కోసం ఆ రహదారి నిర్మాణ కాంట్రాక్టర్లు మట్టి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.



ప్రైవేట్ భూముల్లో మట్టి కొనుగోలు చేయలేని కాంట్రాక్టర్లు ప్రభుత్వ భూములను కొల్లగొట్టే పనిలో నిమగ్నమైయ్యారు.

**అనుమతి హైవే కోసం.. మట్టి తరలింపు వేంచర్ల కోసం**

ఖమ్మం- సూర్యాపేట నేషనల్ హైవేకు పొన్నెకల్లు గ్రామం సమీపంలో జరుగుతున్న నేషనల్ హైవే పనుల కోసం మట్టి తోలేందుకు మైనింగ్, రూట్ పర్మిట్ తీసుకున్నారు.ఓ కన్సట్రక్షన్ కంపెనీకి మట్టి తోలేందుకు మండలంలోని పెద్ద తండాకు చెందిన ఓ మట్టి వ్యాపారి ఒప్పందం కుదుర్చుకున్నాడు. మండలంలోని తనగంపాడు రెవెన్యూ పరిధిలోని 4.53 హెక్టార్ల గుట్టలో మట్టి తోలకాలు జరుపుకునేందుకు మైనింగ్, రెవెన్యూ నుంచి పర్మిషన్ తీసుకున్నాడు. తన భూమి బాగు చేసుకుంటూనే ఆ కంపెనీకి మట్టి అమ్ముకునేందు ప్లాన్ వేశాడు. అనుకున్నదే తడువుగా అన్ని తనుమతులు తీసుకన్నాడు. కానీ ఇక్కడే పప్పులో కాలేశాడు. మొత్తం మట్టిని జాతీయ రహదారి నిర్మాణ పనులకు తరలించాల్సి ఉండగా, సగం మట్టిని జాతీయ రహదారి పనులకు, మరో సగం మట్టిని ఇటీవలే నిర్మాణంలో ఉన్న వెంచర్లకు తరలిస్తున్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం, పెద్దతండా, గుర్రాలపాడు వెంచర్లకు మట్టి అవసరం ఉండగా, ప్రభుత్వం రహదారి నిర్మాణం కోసం అనుమతిచ్చిన మట్టిన అధిక ధరలకు విక్రయించి తరలిస్తున్నట్లు సమాచారం.జాతీయ రహదారి నిర్మాణం చేస్తున్న కంపెనీని మోసం చేయడమే కాకుండా అధికారుల కళ్లుగప్పి వందలాధి ట్రిప్పులు మట్టిని దారి మళ్లిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒక్కొక్క టిప్పర్ రూ.2500 నుంచి రూ.3వేల వరకు మట్టిని వెంచర్ల యజమానులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ విషయంపై సంబంధిత అధికారులకు తెలిసినప్పటికి పట్టించుకోవడం లేదనే విమ్మర్శలు వస్తున్నాయి. దీంతో ఎలాంటి అడ్డు అదుపూ లేకుండా మట్ట దందా కొనసాగుతుంది. ఈ విషయంపై సమగ్రంగా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. మరీ అధికారులు విచారణ చేస్తారా.? లేదంటే గమ్మున్నుంటారా..? వేచి చూడాల్సిందే..?

# జిల్లాలో బాణాసంచా అక్రమ నిల్వాలు

(నిఘావిభాగం- విజయం న్యూస్)

ఖమ్మం, సత్తుపల్లి,మధిర, కొత్తగూడెం నియోజకవర్గంలో టపాసుల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతుంది.. అనుమతులు తారాజువ్వలకే అయినప్పటికి ప్రభుత్వం నిషేధిత మందులను దర్జాగా విక్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది..వేలల్లో చూపిస్తూ లక్షల్లో వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తోంది... అయినప్పటికి అధికారులు తనిఖీలు శూన్యం.. వారే నిమ్మకనీరేత్తనట్లు వ్యవహరిస్తున్నట్లు సమాచారం.. ముఖ్యంగా వారికన్నుసన్నాల్లోనే జరుగుతున్నట్లు ముమ్మరంగా ప్రచారం జరుగుతోంది.. జర్నలిస్టులు అక్కడికి వెళ్తే బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.. అందరికి మట్టాల్సింది ముడుతున్నాయి..మీరు చేసేదేముందేముందంటూ బెదిరిస్తున్నట్లు సమాచారం. అసలు అక్కడ ఏం జరుగుతుందో పూర్తి వివరాలు చూద్దాం.దీపావళి మూడు రోజులు జరిగే బాణసంచా వ్యాపా రంతో వ్యాపారుల కళ్లలో ఆనంద తారాజువ్యలు వెలిగిపోతున్నాయి...కానీ ఆ టపాసుల శబ్దాల మధ్య అక్రమాల పరంపరం కూడా తారస్థాయిలో సాగుతుందన్న విమర్శలు న్నాయి.దీపావళికి మరో నాలుగు రోజులే సమయం ఉండటంతో వ్యాపారులు విక్రయాలకు సంబంధించిన ప్రక్రియకు సిద్ధమవుతు న్నారు.అయితే కొందరు వ్యాపారులు మాత్రం దొడ్డి దారిన దొంగసరుకును సత్తుపల్లి లోకి తీసుకొచ్చి అక్రమ వ్యాపారానికి తెరలేపుతున్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతు న్నారు.ఏటా దీపావళిని కొందరు అక్రమ వ్యాపారులకు సిరులు కురిపించే కనకమహాలక్ష్మిని ఇంటికి నడిపించే పండుగగా మార్చుకుంటున్నారు. వ్యాపారం నడిచేది మూడు రోజులే అయినా లావాదేవీలు మాత్రం రూ.కోట్లలో జరుగుతుంటాయని,సరైన నిఘా లేకపోవడంతోనే అక్రమాలు కోకొల్లలుగా సాగుతునాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రతీ ఏడాది లాగే ఈ సారి కూడా దీపావళి మందులు విక్రయాల్లో భారీగా అక్రమ వ్యాపారం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

**బాణసంచా రవాణాపై తనిఖీలు ఎక్కడ..?**

బాణసంచా విక్రయాల అంశంలో స్టాక్ పాయింట్, రవాణా వీటన్నిటిపై విజిలెన్స్, పోలీసు అధికారులు, ఫైర్ అధికారులు ఎప్పటికప్పుడు ముమ్మర తనిఖీలు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా బాణసంచా స్టాక్ పాయింట్ వివరాలు తెలుసుకొని అక్కడ ఖచ్చితంగా తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. కానీ వ్యాపారులు స్టాక్ పాయింట్ ప్రదేశాలు అడ్రస్సుల్లో తేడాలు చూపిస్తున్నట్లు సమాచారం.వ్యాపారులు చూపించే అడ్రస్ ఒక దగ్గర.. స్టాక్ పాయింట్ మరొక దగ్గర.. టపాసులు నిలువలు విక్రయాలు మరొక దగ్గర జరుగుతున్నట్లు తెలుస్తోంది. బాణసంచా దుకాణాల్లో ప్రభుత్వం అనుమతి ఇచ్చిన టపాసులు మాత్రమే విక్రయిస్తున్నారా.. లేదంటే నిషేధిత టపాసులు ఉన్నాయా.. లేవా అనే విషయాలపై సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సి ఉంటుంది. కానీ సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న దుకాణాల్లో విషయాలు ఎక్కడ కూడా తనిఖీలు జరగడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులకు అక్రమ వ్యాపారం జరుగుతుందనే ప్రచారం ముమ్మరంగా జరుగుతున్నప్పటికి ఎవరు తనిఖీలు చేసే పరిస్థితి లేదని, పట్టించుకునే నాధుడే లేడని పలువురు ఆరోపిస్తున్నారు.

సంబంధిత వ్యాపారులు అమ్మే సామగ్రి అధికారికంగా తీసుకువచ్చిందా? లేక ఆక్ర మంగా తీసుకువచ్చి అమ్ముతున్నారా? అన్న విషయాలను మాత్రం పట్టిం చుకోవడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాన్ని ఆసరాగా చేసుకుంటున్న కొందరు ఆక్రమ వ్యాపారానికి తెరలేపేందుకు సిద్ధపడుతున్నట్టుగా తెలుస్తోంది.పండుగకు ముందే దొడ్డి దారిన దొంగసరుకు తీసుకొచ్చి రూ.కోట్ల ఆదాయం గడించేందుకు పావులు కదుపుతున్నారన్న



ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలో అక్రమ వ్యాపారం సాగుతోందనడానికి గతంలో లారీల కొలదీ పట్టుబడ్డ బాణసంచానే నిదర్శనంగా నిలుస్తుండగా.తాజాగా గత ఆదివారం రాత్రి ఖమ్మం నగరంలోని ధంసలాపురం వద్ద ఖమ్మం అర్బన్ పోలీసులు తనిఖీలు చేసి ఏపీలోని అమరావతి నుంచి అక్రమంగా బాణసంచా తీసుకొస్తున్న ఓ వాహనాన్ని పట్టుకున్నట్లు సమాచారం.ఈ క్రమంలో ఈ ఏడాది కూడా బాణసంచా నిల్వలు విక్రయాలుకు రవాణాపై దృష్టిసారించాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

**అక్రమ వ్యాపారం సాగేదిలా..**

నిబంధనల ప్రకారం వ్యాపారులకు లైసెన్సు కేటాయించిన తర్వాత మాత్రమే సామగ్రి కొనుగోలు చేయాలి. కానీ కొందరు వ్యాపారులు ముందుగానే సరుకు తీసుకువచ్చి నిల్వ ఉంచుతున్నారు. అలా సరుకును తీసుకొచ్చే వారిలో కొందరు వేబిల్లుల్లో తక్కువగా చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒక లారీలో రూ.50లక్షల వరకు ఉంటే దానిని కేవలం రూ5.లక్షల సరుకు ఉన్నట్టుగానే చూపించి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.రాత్రిపూట మాత్రమే రవాణా చేస్తూ మార్గంలో ఉన్న చెక్ పోస్టుల్లోని అధికారులతో ముందుగానే విషయం మాట్లాడుకుని వారికి నయానో భయానో తమ అక్రమ మార్గాన్ని సక్రమంగా నిర్వహించుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. అలా జిల్లా కేంద్రాలకు తీసుకువచ్చిన తర్వాత ఆ సామగ్రిని విభజించి జిల్లాలోని ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఇలా అక్రమంగా జిల్లాకు తెచ్చే దీపావళి బాణసంచా నిల్వల విలువ రూ. కోట్లలోనే ఉంటుందనేది అంచనా. ఎలాంటి పేలుడు పదార్థాలను జనసంచారం ఉండే ప్రదేశాల్లో నిల్వ ఉంచడంకానీ,బస్సుల్లో, రైలులో కానీ రవాణా చేయకూడదు. కానీ రాత్రిపూట నడిచే కొన్ని ప్రైవేటు బస్సుల్లో కూడా ఈ దందా సాగుతోందన్న ఆరోపణలున్నాయి. మరి కొన్ని ప్రైవేటు పార్శిల్ సర్వీ సుల్లో దీపావళి సామగ్రిని కూడా సాధారణ పార్శిల్ కింద చూపి రవాణా సాగిస్తున్నారని సమాచారం.

**ఆ శాఖలు దృష్టి సారించాల్సిందే...**

జిల్లాలో ప్రతి ఏటా సాగుతున్న ఈ అక్రమ వ్యాపారానికి చెక్ పెట్టాలంటే విజిలెన్స్ అధికారులు,వాణిజ్య పన్నులశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు తప్పనిసిరిగా దృష్టి సారించాల్సిందే. వాస్తవానికి షాపులు కేటా యించిన తర్వాత ఆ వ్యాపారులకు చెందిన గోదాముల్లో ఎంత సరుకు ఉంది అన్న విషయాన్ని పరిశీలించాల్సిన రెవెన్యూ అధికారులు నిబంధనలను గాలికి వదిలేస్తున్నారన్న అభిప్రాయాలున్నాయి. జిల్లాకు ఎంత స్థాయిలో పేలుడు పదార్థాలు న్నాయి? అవి ఎక్కడెక్కడ ఎంతెంత స్థాయిలో ఉన్నాయి. ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే ఏ మేరకు నష్టం వాటిల్లుతుంది? అన్న విషయాలను నమోదు చేసుకుని దానికి తగిన చర్యలు తీసుకోవాల్సిన అగ్నిమాపకశాఖ కూడా నామమాత్రంగానే చర్యలు చేపడుతోంది. వీటికి తోడు విజిలెన్స్ నామమాత్రపు తనిఖీలతో సరి పెట్టడం, మరోవైపు చెక్ పోస్టుల వద్ద పట్టించుకోకపోవడం, ఈ తోడు జిల్లాలో రూ.కోట్ల మతాబుల పన్ను ఎగవేస్తున్నా వారిపై వాణిజ్య పన్నుల శాఖ కన్నేయడంలేదు. ఆ శాఖ దృష్టిసారించకపోవడంతో దాన్ని ఆసరాగా చేసుకున్న అక్రమ వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

చిన్న వ్యాపారులకు ఈ అక్రమ వ్యాపారం వల్ల పెద్ద దెబ్బ తగిలే అవకాశం ఉంది. వారు నిబంధనల ప్రకారం లైసెన్స్ మంజూరు అయిన తర్వాత స్టాకు తెచ్చుకోవడం వల్ల కచ్చితమైన ధరలకు అమ్మితేనే వారికి కొద్దో గొప్పో లాభం వస్తుంది. కానీ ఈ ఆక్రమ వ్యాపారం చేసేవారు తక్కువ రేట్లకు సామగ్రి ఇవ్వడంతో కొనుగోలుదారులు అటు వైపు మొగ్గుచూపుతారు. దీంతో చిన్న వ్యాపారులు చిన్నబోయే ప్రమాదం ఉంది. ఎప్పటి నుంచో జిల్లాలో ఈ అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు ఏ. మాత్రం దానిపై దృష్టిసారించలేదు.నాలుగేళ్ల క్రితం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కదిలిన జిల్లా విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించడంతో అసలు విషయం బహిర్గతమైంది. గతంలో ఓ మండలంలో దాడులు నిర్వహించిన సమయంలో అక్కడ ఉన్న ఆశ్రమ నిల్వాలు రూ.50 లక్షలుగా అధికారులు అంచనా వేశారు. అయితే వారు దాడులు చేయడంలో ఒకడుగు ముందుకు వేసి త్వరగా ఆ స్థలానికి చేరుకున్నట్టయితే మరో రూ.50లక్షల నిల్వాలు దొరికి ఉండేవని ఆ శాఖలోనే చర్చ జరిగింది. అక్కడ అక్రమ నిల్వలను పట్టుకున్న అధికారులు మాత్రం దానితోనే సరిపెట్టుకున్నారు. అప్పట్లో రాష్ట్రంలోనే తొలి సారిగా అంత పెద్దమొత్తంలో అక్రమ నిల్వలను స్వాధీనం చేసు కున్న అధికారులు ఈ ఏడాది మరింత నిఘా పెట్టి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. చూద్దాం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారో వేచి చూడాల్సిందే.

VijayamTV

జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను

వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు
ఆసక్తి కలిగిన వారు మీ రిజ్యూమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టివి తెలుగు న్యూస్ చానల్





# విద్యార్థులపై సరైన అవగాహన లేని ఉపాధ్యాయులు..

- విద్యార్థులకు అక్షరాలపై అవగాహన కల్పించండి..
- ఉపాధ్యాయులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం...
- ప్రభుత్వ ఆసుపత్రి లో విధుల్లో లేని డాక్టర్ పై ఆగ్రహం
- మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆకస్మిక పర్యటన..

**చంద్రుగొండ అక్టోబర్ 20(విజయం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులపై కనీస అవగాహన లేకపోవడంపై కలెక్టర్ అనుదీప్ ఆగ్రహం వ్యక్తం చేసారు. వివరాల్లోకి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో గురువారం దామరచర్ల లోని ప్రభుత్వ పాఠశాలను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడగ్గా సరైన సమాధానాలు చెప్పకపోవడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసి ఇప్పటికైనా విద్యార్థులకు కనీసం అక్షరాలపై అవగాహన కల్పించాలని, ఓనమాలు రాకుండా చదువు ఎలా చెబుతున్నారని జిల్లా కలెక్టర్ అనుదీప్ ఉపాధ్యాయురాలపై అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులను తరగతుల వారీగా వారి స్థాయిలను బట్టి సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు. బోర్డుపై లెక్కలు, సరళ పదాలను రాయించి చదివించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలు నీలావతిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కనీసం రాయటం, చదవటం రాకపోతే ఎలా అని, తొలిమెట్టు కార్యక్రమం ప్రధాన ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు. ఉపాధ్యాయురాలు డిప్యూటేషన్, అంగన్వాడీలో చదువు చెప్పలేదు అనే విషయాలు చెప్పేందుకు ప్రయత్నించగా కలెక్టర్ ఆగ్రహంతో సాకులు చెప్పవద్దని హెచ్చరించారు. మరో 15 రోజుల్లో మళ్లీ వస్తానని ఈసారి విద్యార్థులకు చదవడం, రాయడం రాకపోతే చర్యలుంటాయని హెచ్చరించారు. ప్రధానోపాధ్యాయులు సైతం బాధ్యత తీసుకోవాలని హెచ్ఎం శ్రీరాములను ఆదేశించారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో విధుల్లో లేని డాక్టర్ పై కలెక్టర్ ఆగ్రహం**

మండల పర్యటనలో భాగంగా ఆకస్మికంగా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సమయంలో డాక్టర్ లేకపోవడంతో వెంటనే డిఎం అండ్ హెచ్ ఓ దయానంద స్వామి పై ఫోన్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బందితో డాక్టర్ గదిలో సమీక్ష నిర్వహించి పలు రికార్డులను తనిఖీ చేశారు. హోమియోపతి వైద్యశాలను తనిఖీ చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రవీణ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, పంచాయతీరాజ్ శాఖ ఈ ఈ సుధాకర్, ఏఈ శ్రీనివాసరావు, ఎంపీడీవో అన్నపూర్ణ, తహసిల్దార్ వర్షా రవికుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ధారా బాబు, ఉప్పతల ఏడుకొండలు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్, భూపతి శ్రీనివాసరావు, గాదె శివప్రసాద్, రాము, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కబడ్డీ ఆడుదామా....
# అయితే ఖమ్మం రండీ..

(మొదటి పేజీ తరువాయి)

క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇరు పోటీలలో విజేతలకు మొదటి బహుమతి రూ. లక్ష, తర్వాత స్థానాల్లో నిలిచిన ఏడు జట్లకూ నగదు బహుమతులు ఉంటాయని వివరించారు. అనంతరం పోటీలకు సంబంధించిన పోస్టర్, ప్రోమోలను పీఎస్ఆర్ ట్రస్ట్ బాధ్యులు ఆవిష్కరించారు. ఈ టోర్నీలను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

**ఖమ్మంలో కబడ్డీ పోటీలు ...**

ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో 28,29,30వ తేదీల్లో జిల్లాలో ఎన్నడూ లేని విధంగా మ్యాట్లపై డే అండ్ నైట్ కబడ్డీ పోటీలు పురుషులు, మహిళల విభాగాల వారీగా



నిర్వహిస్తున్నామన్నారు. ఆహ్వానిత టీంలు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొంటాయన్నారు. సుమారు 400 మందికి పైగా హాజరయ్యే వారిలో జాతీయస్థాయి క్రీడాకారులు సైతం ఉన్నారని తెలిపారు.

**జూనియర్స్‌కు కొత్తగూడెంలో వాలీబాల్ పోటీలు ...**

వాలీబాల్ అసోసియేషన్ గుర్తింపు పొందిన బాలబాలికలకు జూనియర్స్ విభాగంలో కొత్తగూడెంలోని ప్రకాశ్ స్టేడియంలో 28,29,30,31వ తేదీల్లో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని ట్రస్ట్ బాధ్యులు పేర్కొన్నారు. సుమారు 400 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరవుతారని తెలిపారు.

ఈ సమావేశంలో ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కార్పొరేటర్ మలీదు జగన్, మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్ భాయ్, చింతమళ్ల గురుమూర్తి, మియాభాయ్, ఉమ్మినేని కృష్ణ, కీసర పద్మజారెడ్డి, కొంగర జ్యోతిర్మయి, విజయలక్ష్మి, గుడిపూడి రజనీకాంత్, వట్టికూటి సైదులు గౌడ్, చావా ప్రవీణ్, మెండె వెంకటేష్ యాదవ్, శేఖర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

- టిడబ్ల్యూ జే ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్పీకి వినతి

**భద్రాద్రి కొత్తగూడెం,అక్టోబర్ 20 (విజయం న్యూస్):** ప్రభుత్వ నిరోధక మారక ద్రవ్యాలు సరఫరా చేస్తున్నాడు అనే అనుమానంతో ఓ వ్యక్తిని ఫోటోలు తీసిన ఇద్దరు పత్రికా విలేకరులపై అశ్వాపురం పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎస్పీ వినీత్ కి వినతి పత్రం అందజేశారు. విధుల నిర్వహణలో ఉన్న పాత్రికేయులకు అనుమానస్పదంగా విలేకరులపై ఫిర్యాదు చేసిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై తారసపడడం తో అతని వద్దకు వెళ్లి చూడగా గుట్కా అంబర్ ప్యాకెట్లు ఉండటంతో వాటిని ఫోటోలు తీయడం జరిగింది అన్నారు.. కానీ తన దగ్గర విలేకరులు డబ్బులు డిమాండ్ చేశారని గుట్కా వ్యాపారం చేసుకునే వ్యక్తి ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీసులు ఇద్దరు విలేకరులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో స్పందించిన ఎస్పీ.. పోలీసులు, జర్నలిస్టుల మధ్య ఉన్న అవినాభావ సంబంధాలు అని గుర్తు చేస్తూనే విలేకర్ల పై పెట్టిన కేసును పరిశీలిస్తానని తెలిపారు. ఎస్పీకి ఫిర్యాదు



చేసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కర్ర అనిల్ రెడ్డి, ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూదోట సూరిబాబు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి చీరపు సాయి, సంపత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.


**విలేకర్లు కావలెను**

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు, నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.

hanumananjaiah@gmail.com

సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం

**ఖాళీల వివరాలు :**
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,

ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.


# గోళ్ళ పాడు ఛానల్‌పై కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి పువ్వాడ..

- నిర్దేశించిన పనులన్నీ పూర్తి చెయ్యాలి..
- ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టండి..
- పలు సూచనలు చేసిన మంత్రి పువ్వాడ..
- త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు ఆదేశం..

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 20(విజయంన్యూస్):** ఖమ్మం 3వ పట్టణ పరిధిలో చేపడుతున్న గోళ్లపాడు చానల్‌పై కొనసాగుతున్న పలు ఆధునికీకరణ, అభివృద్ధి పనులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గురువారం పరిశీలించారు. తొలుత ప్రకాష్ నగర్, శ్రీనివాస నగర్, ఏఎంసి మార్కెట్ వెనుక, పంపింగ్ వెల్ రోడ్, రంగనాయకుల గుట్ట, దర్గా, సుందరయ్య పార్క్, పిల్లి కృష్ణ వారి తోట, కాల్వఒడ్డు, ట్రంక్ రోడ్ లో గల వీధి వ్యాపారుల సముదాయం తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోళ్లపాడు ఛానల్ ఆధునీకరణ పనుల్లో భాగంగా పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. పంపింగ్ వెల్ రోడ్, రంగనాయకులు గుట్ట, సుందరయ్య పార్క్ ముందు, వెనుక భాగాలలో, దాల్



మిల్ వద్ద మొత్తం 5 పట్టణ ప్రకృతి వనాలు అభివృద్ధి పర్చుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా పార్కుల్లో పిల్లల ఆట పరికరాలు, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ లు, రెండు చోట్ల ఫౌంటెన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. పట్టణ క్రీడా ప్రాంగణాల్లో స్థానిక యువతకు ఆసక్తి గల క్రీడలకు సంబంధించి కోర్టుల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఫెన్సింగ్, లైట్లు, ఆకర్షణీయమైన పచ్చదనంతో తీర్చిదిద్దుతున్నట్లు ఆయన అన్నారు. కాల్వల నిర్మాణ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పార్కుల కిరువైపుల రహదారి నిర్మాణం చేపడతామని ఆయన తెలిపారు. సుందరయ్య పార్కు వెనుక వైపు డ్రైనేజి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కాల్వఒడ్డు, ట్ర%శీ%క్ రోడ్ వీధి వ్యాపారుల దుకాణాల సముదాయం, పార్కింగ్ స్థలాల పనులు పురోగతిలో ఉన్నట్లు, పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని, దీంతో రహదారిపై ట్రాఫిక్ సమస్యలు ఉండవని ఆయన తెలిపారు. పనుల పురోగతిపై రోజువారీ సమీక్ష చేస్తున్నట్లు మంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు. మురికినీటి డ్రెయిన్స్ 92 శాతం, అండర్ గ్రౌండ్ డ్రయినేజి పనులు 99 శాతం పూర్తయినట్లు ఆయన వివరించారు. మిగులు పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పర్యటనలో మంత్రి ప్రాంతవాసులను కలుస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుంటు, పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. పనుల పూర్తితో 3వ పట్టణ రూపురేఖలు మారిపోతాయని, ప్రాంతం అంతా అభివృద్ధి చెందుతుందని, స్థలాలు విలువలు పెరుగుతాయని మంత్రి అన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, అధికారులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ అధ్యక్షులుగా తొలి గాంధీయేతర కుటుంబీకుడు

- మల్లికార్జున ఖర్గే ఎన్నిక పట్ల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సంబురాలు

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 20(విజయంన్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడుగా తొలి గాంధీ యేతర కుటుంబీకులుగా మల్లికార్జున ఖర్గే ఎన్నిక అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. మల్లికార్జున ఖర్గే ఎన్నిక పట్ల





గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. రెండు శతాబ్దాల తరువాత కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడుగా వహిస్తున్నా తొలి గాంధీయేతర కుటుంబీకుడిగా నిలిచారని అలాగే వారు కార్మిక నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంబించి, అంచలంచలుగా ఏదిగి పార్టీ నాయకత్వం వహించే స్థాయికి చేరుకున్నారని అన్నారు. మల్లికార్జున ఖర్గే సొంత రాష్ట్రం కర్ణాటక, 1942లో జూలై 21 న కర్ణాటకలోని బీదర్ జిల్లా బల్కి తాలుకా లోని వరవట్టి గ్రామంలో జన్మించారు.

ప్రాథమిక విద్యనుంచి BA డిగ్రీ అతరువాతలా కూడా ఖర్గే గారు గుల్బార్గ లోనే చదివారు జస్టిస్ శివరాజ్ పటేల్ వద్ద జూనియర్ ప్రాక్టీస్ ప్రారంభించడం జరిగిందని అ సమయంలో లేబర్ యూనియన్ కేసులను ఎక్కువగా వాదించేవారు.అ తరువాత కార్మిక నాయకుడిగా రాజకీయాలలో అడుగుపెట్టి ఎదురులేని నాయకుడిగా ఎదిగారని అన్నారు. 52 ఏళ్ల తరువాత దళిత అధ్యక్షుడిగా ఎన్నిక కాబడిన శ్రీ మల్లిఖార్జున ఖర్గే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు కాంగ్రెస్ పార్టీ సైనికుడిగా పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తారని, దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపీతం చేస్తారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకోస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. 1972లో కర్ణాటక తొలిసారి ఎన్నికల్లో పోటీచేసి గెలవటం జరిగింది. 1976లో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో విధ్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపాట్టారు అసమయంలో సుమారు 16వేలకు పైగా యస్సి, యస్, బ్యాక్ లాగ్ ఉపాధ్యాయుల పోస్టుల నియామాకాలను చేపట్టి అరాష్ట్రంలో చరిత్ర సృష్టించారని వారు అన్నారు. అ తరువాత పలుమార్లు మంత్రిగాను పనిచేయడం జరిగింది. అసెంబ్లీ మరియు లోక్ సభ లలో 12 సార్లు విజయం సాదించడం జరిగిందని అన్నారు. మహ్మద్ జావేద్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మంత్రి వర్గంలో రైల్వేకార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి తోడ్పాటు అందించిన ఘనత శ్రీ మల్లిఖార్జున ఖర్గే గారికి దక్కుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నాగండ్ల దీపక్ చౌదరి, పి సి సి సభ్యులు జిల్లా ఒ బి సి సెల్ అద్యక్షులు శ్రీ పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర మైనార్టీ నాయకులు బీహెచ్ రబ్బాని,ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ్డు బొందయ్య. జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్, యండి. ముస్తాఫా, యస్.కె. హుస్సేన్, కిలారు రవికుమార్, యస్డీ గౌస్, కార్పోరేటర్లు శ్రీదుద్దుకూరి వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, శ్రీమతి యండి. రఫేదాబేగం, గజ్జెల్లి వెంకన్న, పాలకుర్తి నాగేశ్వరావు నరాల నరేష్, ఐఎన్టీయుసీ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అబ్బాస్ భాయ్, మందటి ఇజ్రాయిల్, దేవత్ శంకర్ నాయక్, బోజెడ్ల సత్యనారాయణ, ఎస్ కె రజి, బిరెడ్డి రమేష్, అహద్, సమ్మయ్య, బచ్చలకూర నాగరాజు, యుత్ కాంగ్రెస్ జిల్లా నాయులు మామిడాల పుల్లయ్య, ముజాఫర్, యస్కె పాషా, ఆసిముద్దీన్, ఫక్రుద్దీన్, శ్రీశైలం, దామళ్ళ భాస్కర్, జెర్రిపోతుల అంజిని, ఎడవెల్లి నాగరాజు, గాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విస్తరణ, ప్రజాఉద్యమ నిర్మాణమే లక్ష్యం

- మౌనంగా భరించకండి, పోరాటాలకు సంసిద్ధులుకండి
- ఉద్యమస్ఫూర్తిని చాటిన జాతీయ మహాసభలు
- మీడియా సమావేశంలో సి.పి.ఐ నేత బాగం

**ఖమ్మం , అక్టోబర్ 20(విజయంన్యూస్):** పార్టీ విస్తరణ, ప్రజా ఉద్యమ నిర్మాణమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించనున్నట్లు సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు .దేశ ప్రజల పాలిట బీజేపీ అత్యంత ప్రమాదకరంగా మారిందని, ఆర్ధిక వ్యవస్థ పతనమవుతున్నా బీజేపీ సరైన రీతిలోస్పందించ లేదన్నారు. గురువారం స్థానిక సి.పి.ఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సి.పి.ఐ జాతీయ 24 మహాసభలు ఈనెల 14 నుంచి 18 వరకు విజయవాడ నగరంలో జరిగాయని ఈ మహాసభలకు 16 దేశాల నుంచి 21 పార్టీల సౌహార్ధ ప్రతినిధులపాటు 809 మంది ప్రతినిధులు హాజరయ్యారన్నారు. ఒక ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైన మహాసభలు ఉద్యమ స్ఫూర్తిని చాటాయని హేమంతరావు తెలిపారు. 14న జరిగిన బహిరంగసభకు హాజరైన ప్రజానీకాన్ని చూస్తుంటే ప్రభుత్వ వ్యతిరేకత ప్రతింభిస్తుందని ఆయన అన్నారు. దేశంలో బీజేపీ అత్యంత ప్రమాద కరంగా మారి ప్రజల జీవనవిధానాన్ని దెబ్బతీస్తుందని ఆయన ఆరోపించారు. బీజేపీ అనుసరిస్తున్న ఆర్ధిక విధానాలతో వస్తున్న ఇబ్బందులను ప్రజలు మౌనంగా భరించ కుండా పోరాటాలకు సంసిద్ధులు కావాలని ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలకు మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీజేపీని అడ్డుకోవడమే లక్ష్యంగా ప్రజా స్వామ్య లౌకిక ప్రజా తంత్ర శక్తులు ఐక్యం కావాలసిన సమయం ఆసన్నమైందన్నారు. బీజేపీని నిలువరించడమే లక్ష్యంగా రానున్న




కాలంలో పనిచేస్తామని హేమంతరావు తెలిపారు. ఎన్నికల్లో బూర్జువా పార్టీలు అనుసరిస్తున్నవైకరి,ఖర్చు పెడుతున్న డబ్బువలన ప్రజల భావ వ్యక్తీకరణ సాధ్యం కావడం లేదన్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చుచేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయన్నారు. 2025 డిసెంబర్ 26 నాటికి కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని, శతజయంతి ఉత్సవాలను ఊరువాడలో నిర్వహించడంతో పాటు ఒక మిలియం సభ్యత్వం లక్ష్యంగా పనిచేయనున్నామని హేమంతరావు తెలిపారు. ప్రమాదకర పరిస్థితులను ప్రతిఘటించేందుకు ప్రజలను సంసిద్ధులను చేయనున్నామన్నారు.

సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ మహాసభలు మూడోసారి విజయవాడనగరంలో జరిగిన సందర్భంగా ఖమ్మం జిల్లా నుంచి ప్రజలు భారీగా తరలి వెళ్ళారని ఆయన తెలిపారు. ప్రజల కదలిక సి.పి.ఐ పట్ల సానుకూలతను తెలియజేస్తుందన్నారు. మహాసభల స్ఫూర్తితో ప్రజా సంఘాల నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తామని ప్రసాద్ తెలిపారు. విలేకర్ల సమావేశంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహ్మద్ మౌలానా, దండి సురేష్, కౌన్సిల్ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎస్.కె.జానిమియా, సిద్దినేని కర్ణకుమార్ పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరులకు మంత్రి పువ్వాడ అజయ్ ఘన నివాళులు

**హైదరాబాద్:** విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. అక్టోబర్ 21, పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరుల సేవలను మంత్రి స్మరించుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలొడ్డిన పోలీస్ అమరుల సేవలను ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. అమరుల స్ఫూర్తితో పోలీసులు తమ విధి నిర్వహణకు పునరంకితం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. అమరులైన పోలీసు కుటుంబాలను ఆదుకోవడానికి, వారి సంక్షేమానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తు చేశారు.



# శాఖమూరి దుర్గప్రసాద్‌కి నివాళులర్పించిన రాయల

**నేలకొండపల్లి, అక్టోబర్ 20(విజయంన్యూస్):** పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో శాఖమూరి దుర్గ ప్రసాద్ దశ దిన కర్మ కార్యక్రమానికి హజరైన టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదల్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, యస్.సీ.సెల్ అధ్యక్షులు జెల్లిపల్లి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, వంగూరి బాలాజి, గట్టీగుండ్ల విజయ్, ధనవత్ సంతోష్, లంజపల్లీ వీరబాబు తదితరులు పాల్గొన్నారు..

# పాఠశాలలను పరిశీలించిన ఏఎంఓ

**ఏన్కూరు, అక్టోబర్ 20(విజయం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అభ్యసన తొలిమెట్టు కార్యక్రమాన్ని. జిల్లా విద్యాశాఖ ఏ ఎం ఓ బి రవి కుమార్ పరిశీలిం



చారు. గురువారం, ఏన్కూరు హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో చదవడం, రాయడాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.అనంతరం మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలా , హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నాగేశ్వరరావు ,సి ఆర్ పి లు కృష్ణ ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు

# బోధ వ్యాదిని నివారిద్దాం.. ఆరోగ్యంగా జీవిద్దాం

## ఎంపీటీసీ మాదాసు ఉపేందర్

**కూసుమంచి, అక్టోబర్ 20(విజయంన్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సి కూసుమంచి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక బోధ వ్యాది నివారణ మాత్రలు ప్రతి గ్రామం నందు సిబ్బంది ఇంటింటికీ తిరిగి బోదకాలు నివారణ మాత్రాలు పంపిణీ చేశారు. మండలం మొత్తం మీద ఈరోజు 232 టీంలు 36465 మందికి(70%)మందికి మాత్రలు మింగించారు.మిగిలిన వారికి నేడు,రేపు మింగించడం జరుగుతుందని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని చేగొమ్మ గ్రామంలో డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్



డాక్టర్ శిరీష సందర్శించి టాబ్లెట్లు పంపిణీ విధానాన్ని పరిశీలించారు.బోదకాలు వ్యాధిగ్రస్తులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో భాగంగా గురువారం కూసుమంచి హైస్కూల్ నందు ముఖ్య అతిథిగా కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ ఈ కార్యక్రమంను ప్రారంభించి పిల్లలకు వయసును బట్టి డీఈసీ టాబ్లెట్లు, ఆల్బండజోల్ టాబ్లెట్, ఐవెర్మెక్టిన్ టాబ్లెట్లు మ్రింగించినారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ విద్యార్థులకు వ్యాధి గురించి నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు హైస్కూల్ ప్రిన్సిపల్ విక్రమ్ రెడ్డి, హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ మైమూనా,సీహెచ్ఓ వలీఉద్దీన్ ఇతర టీచర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### జాగ్రత్తలు తీసుకోవడం వల్ల

# పంటను రక్షించవచ్చు

- వరి, మిర్చి, పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయశాఖాధికారి

**కూసుమంచి, అక్టోబర్ 20(విజయంన్యూస్):** కూసుమంచి మండలంలోని జీళ్ళ చెరువు గ్రామంలో వరి ,పత్తి ,మిర్చి పంటలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి గురువారం పలు పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం కురుస్తున్నటువంటి అధిక వర్షాలకు రైతులు వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి చేనులో ఎండు తెగులు రావడం వలన మొక్కలు ఎండిపోవడం జరుగుతుందని, కావున రైతులు దీనిని గమనించి పత్తిలో పలు మందులను పిచికారి చేయడం వల్ల తక్షణమే పంటను కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే మిర్చి, వరి పంటలు కూడా దెబ్బతినే



అవకాశం ఉంటే పంట చేలను మీకు అందుబాటులో ఉన్న ఏఈవోలకు చూపించి, వారి సలహాలను తీసుకోవాలని సూచించారు. ఇష్టానుసారంగా ఎరువులను, మందులను పిచికారి చేయడం వల్ల రైతులు నష్టపోతారే తప్ప ప్రయోజనం లేదన్నారు. శాస్త్రీయంగా పంటలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవీందర్ హాజరైయ్యారు.

### తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్

# జిల్లా చైర్మన్‌గా సత్యం

- అభినందించిన తోటి వ్యాపారులు

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 20(విజయంన్యూస్):** తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా బానోత్ సత్యం నియమితులయ్యారు. తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు అధ్యక్షతన బల్లేపలిలో జరిగిన కార్యక్రమంలో సత్యంను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అన్నం వీరప్రసద్ తెలిపారు.



అసోసియేషన్ కు సత్యం చేసిన సేవలను గుర్తించి క్రమశిక్షణ సంఘం చైర్మన్ గా నియమించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్ రంగంలో ఖమ్మం జిల్లా ముందజలో ఉందని అన్నారు. రియల్ ఎస్టేట్ ఏజంట్లు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఏజెంట్లకు కమీషన్ చెలించడంలో కొనుగోలు, అమ్మకందారులు మోసం చేయవద్దని కోరారు. అనంతరం పలువురు ఏజెంట్లకు ఐడీ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అన్వర్ పాష, నగర ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలి, మాలోతు చందూలాల్, పఠాన్ జానీ, శామ్, అనిల్ కుమార్, సురేష్ కుమార్, మంగ్యా నాయక్, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన లైన్స్ క్లబ్


**అశ్వాపురం, అక్టోబర్ 20:** మొండికుంట గ్రామానికి చెందిన దండి లింగయ్య పక్షవాతం తో మంచానికి పరిమితమైన విషయం తెలుసుకున్న అశ్వాపురం లయన్స్ క్లబ్ వారు భాదితుని ఇంటికి వెళ్ళి గురువారం 5000/- రూపాయలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అంద చేసారు. లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారి ద్వారా భాదితునికి సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు మంతెన రత్నాకర్, నరేష్,ఛార్టర్డ్ ప్రెసిడెంట్ గాదె కేశవరెడ్డి,క్లబ్ సభ్యులు సజ్జ శ్రీను,పర్వత నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు ఆర్థిక ఓదార్పు

- ఎంపీ నామ క్యాంప్ ఆఫీస్‌లో నలుగురికి రూ.1 లక్షా 89 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ
- కార్యక్రమంలో నల్లమల వెంకటేశ్వరరావు

**ఖమ్మం, అక్టోబర్ 20(విజయంన్యూస్):** సీఎంఆర్‌ఎఫ్ పథకం ఆపదలో ఉన్న పేదలకు ఎంతో ఆర్థిక ఓదార్పునిస్తుందని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నలుగురికి మంజూరైన 1 లక్షా 89 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను నల్లమల, క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రత్యేకించి తీసుకుంటున్న చొరవ వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి భరోసా ఇస్తుందన్నారు. అనారోగ్య కారణాలతో ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న పేదలు ఆర్థికంగా ఇబ్బందిపడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను పెద్ద ఎత్తున ఆదుకుంటున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి, అండగా ఉంటుందన్నారు. కేసీఆర్ వల్ల పేదలు సైతం కార్పొరేట్ వైద్యాన్ని పొందుతున్నారని అన్నారు. నిత్యం ప్రజా సేవ గురించి ఆలోచించే కేసీఆర్ ను గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు పేదల పాలిట వరంగా మారాయన్నారు. ప్రతి ఒక్కరికీ ఏదో రూపంలో



లబ్ధి చేకూరుస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా చేసిన కేసీఆర్ నాయకత్వం దేశానికి అవసరమన్నారు. తెలంగాణ మాడల్ ప్రగతిని దేశ వ్యాప్తంగా సాధించాలంటే బీఆర్‌ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తన్నీరు రవికుమార్, పార్టీ యూత్ విభాగం మధిర నియోజకవర్గ కన్వీనర్ కూన నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు వేలాద్రి నరసింహారావు, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, పార్టీ సోషల్ మీడియా మధిర నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్లూరి హరీష్ బాబు, తదితరులు పాల్గొన్నారు

# బోధవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- సర్పంచ్ కళ్యాణపు కొండలరావు

**కల్లూరు అక్టోబర్20(విజయం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఫైలేరియా నివారణ కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని పడమట లోకారం సర్పంచ్ కళ్యాణపు కొండలరావు అన్నారు.గురువారం గ్రామ పంచాయతీ ఆవరణంలో వైద్య సిబ్బందితో కలిసి ప్రజలకు డి.ఇ.సి,ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశానుసారం,జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి,జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ సూచన మేరకు అక్టోబర్ 20 నుండి 22 వరకు ఈమాత్రలు పంపిణీ ఉంటుందని గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ మాత్రలు తీసుకోవడం వల్ల బోదకాలు, నులిపురుగుల (నట్టలు) వ్యాధిని నివారించవచ్చని డి.ఇ.సి.,ఆల్బెండ జోల్ మాత్రలను ప్రజలు ఏడాదిలో ఒకరోజు నిర్ధారించిన రోజున వేసుకోవాలని నులి పురుగుల నివారణకు 1-2 సంవత్సరాల లోపు పిల్లల కూడా కలుపుకొని అల్బెండజోల్ అర్ధమాత్ర అనగా 200 ఎమ్ జి మాత్రను ఆహారం తిన్న తరువాత వేసుకోవాలని, పరిగడుపున వేసు కుంటే కడుపులో తిప్పినట్టుగా ఉంటుందన్నారు.ఒకవేళ కొంతమందికి ఈ మాత్రలు పడకపోతే సూక్ష్మ ఫైలేరియా వాహకాలు కలిగిన వారిలో జ్వరం, వికారం, తలనొప్పి,మత్తు,ఒళ్ళునొప్పులు, దురదలు (రాష్) వంటి లక్షణాలు ఉంటాయని దీనివల్ల ఎటువంటి భయబ్రాంతులకు గురి కావద్దని ఒకటి రెండు రోజుల్లో వాటంతట అవే తగ్గుతాయి అని పేర్కొన్నారు.వ్యాధి సంక్రమించిన వారు వ్యాధి వచ్చిన భాగాలను నిత్యం



నీటితో శుభ్రపరచుకోవాలి అలా కడిగిన కాళ్ళను పోడి బట్టతో శుభ్రంగా తుడుచుకోవాలని తెలిపారు.ఏదైనా యాంటి బయోటిక్ ఆయింట్మెంట్ రాయాలని.రోజు క్రమం తప్పకుండా కాళ్ళకి సంబంధించిన వ్యాయామం చేయాలన్నారు.ఈ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా కృషి చేయాలన్నారు.చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోనీ వ్యాధి కారక దోమలను అరికడ్డటం వలన దీనిని నిర్మూలించవచ్చు అన్నారు.గర్భిణీలు సంవ త్సరంలో పిల్లలు,అనారొగ్యంతో ఉన్న వారు వాడకూడదని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ ఏఎన్ఎం పద్మ,గ్రామపంచాయతీ సెక్రటరీ అశోక్,అంగనవాడి టీచర్లు శ్రీ లక్ష్మీ, రాధ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నా రు.

# టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

**కూసుమంచి, అక్టోబర్ 20(విజయంన్యూస్):** కూసుమంచి మండల కేంద్రం నందు జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) మండల మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ కార్యకర్త వి.వెంకటనర్సయ్య పతాకావిష్కరణ చేసి మహాసభలను ప్రారంభించారు. ప్రారంభానికి ముందుగా అమరజీవి నాగటి.నారాయణకి మహాసభ ఘనంగా నివాళి ఘటించింది. టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి.వి.నాగ మల్లేశ్వర రావు, జిల్లా కార్యదర్శులు మండవ.నర్సయ్య, పినపాక.సురేష్ హాజరయ్యారు. నూతన కమిటీ అధ్యక్షులుగా డి.రవికిరణ్ ,ప్రధాన కార్యదర్శిగా పి.కృష్ణారావు,ఉపాధ్యక్షులుగా ఎస్ శ్రీనివాసరాజు మరియు టి.విజయలక్ష్మి కోశాధికారిగా పి.కృష్ణ ఆడిటర్‌గా ఎం.శ్రీనివాసరావు కార్యదర్శులుగా బి.బాబురావు, ఎన్.నరసింహారావు, ఎం.ఉపేంద్ర, ఈ.విజయలక్ష్మి ఎల్.వీర బాబు, ఎస్.కె.జమీల్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఎన్నికల అధికారిగా సిహెచ్.సుభాషిణి వ్యవహరించారు నూతన కమిటీ విద్య,ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికై,ప్రభుత్వ విద్యారంగాన్ని




కాపాడుటకై కృషి చేస్తామని తెలిపింది ఈ మహాసభలో సీనియర్ కార్యకర్తలు ఎం.రాణి,ఆర్.విక్రం రెడ్డి ఏ.శ్రీనివాసరావు, మధుసూదన్ రావు,నేతాజీ,శ్రీదేవి మొదలు వారు పాల్గొన్నారు.

# పక్కాగా పోడు సర్వే నిర్వహించాలి

**అశ్వాపురం, అక్టోబర్ 20(విజయం న్యూస్):** జడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ,వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ గురువారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో జరుగుతున్న పోడు భూముల సర్వే తీరును ఫారెస్ట్ అధికారులతో కలిసి పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.



ఎలకలగూడెం పంచాయతీ రేగులగండి ఫారెస్ట్ బీట్ నందు కంపార్ట్మెంట్ 184 లో పోడు భూముల సర్వేలో పాల్గొన్న రైతులతో జడ్పిటిసి మాట్లాడుతూ పోడు రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, దరఖాస్తు చేసిన పోడు సాగుదారులందరి భూములను సర్వే చేస్తారని అన్నారు.పోడు రైతులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కలేటి నరసింహారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు వీరస్వామి,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వాణి, పంచాయతీ కార్యదర్శి,మండల నాయకులు గడకారి రామకృష్ణ,నెల్లిపాక సర్పంచ్ గొర్రెముచ్చు వెంకటరమణ, నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మంగళగిరి రామకృష్ణ, పిట్టా శ్రీను,డేవిడ్, కత్రం రాము, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**కల్లూరు అక్టోబర్ 20 (విజయం న్యూస్):** కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకోండి, లింగాల,పాయపూరు గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల,కె.వీ. కె,వైరా శాస్త్రవేత్తలు డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ రవికుమార్, చైతన్య, ఫణి ప్రత్తి,మిర్చి పంటలను సందర్శించి ప్రస్తుతం వరి పంటలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు మిర్చిలో కొమ్మ కుళ్ళు తెగులు ప్రత్తిలో రసం పీల్చే



పురుగులు, బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు, తలమాడు, కాయ కుళ్ళు మరియు పోషకాలలోపాలను గుర్తించి తగు నివారణ చర్యలు చేపట్టవలసిందిగా రైతులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా బ్యాక్టీరియా తెగులును తట్టుకునే వరి వంగడం ధన్ -53 ను కెవికె శాస్త్రవేత్తలతో పరిశీలించడం జరిగింది.సర్వేనెంబర్ వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులు చేసిన పంటల నమోదును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం రూప, వ్యవసాయ విస్తరణ అధికారులు కె,నరేష్ , కె,వెంకటేష్, షేక్ హుస్సేన్ సాహెబ్, ఎమ్,పవన్ కళ్యాణ్, చిన్న కోరుకొండి సర్పంచ్ నామారాధమ్మ గారు మరియు రైతులు దేవరపల్లి శ్రీనివాసరావు, మద్దినేని సత్యనారాయణ,కట్టా వెంకటేశ్వరరా వు,నామ వెంకటేశ్వరరావు,రావూరి అంజయ్యా, మద్దినేని లోకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్‌కి వినతి పత్రం ఇచ్చిన మద్దిశెట్టి

**సత్తుపల్లి అక్టోబర్20 (విజయంన్యూస్):** సత్తుపల్లి మండల పరిధిలోని చంద్రాయ్యపా లెం,అభిపురా,బుగ్గపాడు,గాంధీనగర్,రుద్రాక్ష పల్లి,నాగుపల్లి,పాతూరు,రేగళ్లపాడు గ్రామా లకు సంబంధించి అసైన్మెంట్ భూములు ఆక్రమించుకున్నారని,ఎవరి భూములు వారికి పట్టాలు ఉండి అర్హత కలిగిన వారికి భూము లు అప్పచెప్పాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఎమ్మార్వో స్పందించి పూర్తి విచారణ జరిపి న్యాయం జరిగేలా చూస్తామని,ఇట్టి విషయా న్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో భారతీయ సర్వ సమాజ్ మహాసంఘ్ సత్తుపల్లి మండల అధ్యక్షులు కూరం మహేందర్,గీగా సురేష్, పామార్థి లక్ష్మయ్య,జిల్లా అధ్యక్షులు పలగానీ శీనివాసరావు, సంక్రు, బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలు పెద్దలు పాల్గొన్నారు.



# కారు గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి

- చేనేతకు చేయూత కేసిఆర్ ఘనతే
- పలుకరిస్తూ.. ప్రచారం చేస్తూ.. జనంతో మమేకమైన మంత్రి పువ్వాడ అజయ్

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 20(విజయంన్యూస్):** మునుగోడు ప్రజలకు మాయమాటలు చెప్పి ఎమ్మెల్యేగా గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అనంతరం పత్తా లేకుండా పోయిండని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి



పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. గురువారం ఉదయం 7 గంటలకు కొరటికల్ గ్రామంలో మంత్రి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కలియ



దిరిగి ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. జనంతో మమేకమవుతూ కష్టసుఖాల్లో ఇంటి పార్టీగా టీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసాను అందిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. రాజగోపాల్ రెడ్డి స్వార్థంతో మునుగోడుకు ఉపఎన్నిక వచ్చిందన్నారు. ప్రజలు ఓటేసి గెలిపించేది వారి సమస్యల పరిష్కారం కోసమేనని, సొంత పనుల చక్కదిద్దుకోవ డానికి కాదని విమర్శించారు. మునుగోడు ప్రజల కోసం కాకుండా, తన సొంత కాంట్రాక్టుల కోసం పనిచేస్తానని తానే చెప్పుకుంటున్నాడని, అలాంటి వ్యక్తికి ఎందుకు ఓటెయ్యాలన్నారు.చేనేత వస్త్రాలపై పన్ను వేసిన తొలి ప్రధాని మోదీనే అని చేనేత కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు మోదీ ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. పొదుపు, బీమా పథకం వంటి సంక్షేమ కార్యక్రమాలను బీజేపీ రద్దు చేసిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా బడ్జెట్ ఇచ్చి నేతన్నలను ఆదుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నేతన్నల సంక్షేమ కార్యక్రమాలు మరింత బలంగా కొనసాగాలంటే తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని, నేతన్నల భవిష్యత్తును ఆగమ్యగోచరంగా మారుస్తున్న భారతీయ జనతా పార్టీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# మునుగోడు గెలుపే లక్ష్యంగా ముందుకు

- జోరుగా పువ్వాడ దళం ప్రచారహోరు
- పక్కా ప్రణాళికతో మునుగోడులో మంత్రి మకాం

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 20(విజయంన్యూస్):** మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. మంత్రికి ఓ యూనిట్ బాధ్యతలను అప్పగించగా స్థానిక నేతలతో కలిసి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇంటింటికెళ్లి తెలంగాణ సర్కార్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు.గురిపెట్టిన బాణంలాంటి వ్యూహం, కాలాన్ని సైతం మార్చగల కర్తవ్యం, మంత్ర ముగ్ధం చేసే మాట, పరిణత, ఉద్దండుల్ని మించిన రాజకీయ చతురత ఇవన్నీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లో మెండుగా ఉన్నందున వాటిని ఈ ఎన్నికలో గెలుపు అస్త్రాలుగా మంత్రి ప్రయోగిస్తారు అని



పువ్వాడ అనుచరగణం ద్వారా తెలుస్తోంది. తన చాణక్యం, వ్యూహాలకు ప్రతివ్యూహాలు రచనలో మంత్రి అజయ్ ఇప్పటికే నిమగ్నమయ్యారు అని పేర్కొన్నారు.

### ముమ్మరంగా ప్రచారంలో పువ్వాడ గులాబీదళం

నల్లగొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికకు నగారా మోగిన నేపథ్యంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గులాబీదళంతో కలిసి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలోని ఇంటింటికీ తిరిగి ప్రతి ఓటరుకూ వివరించేలా టీఆర్ఎస్ ప్రచార వ్యూహాన్ని రూపొందించింది.



ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ భూతంతో ఇరవైలోనే అరవై ఏండ్ల ఛాయలతో కునారిల్లిన జనానికి మిషన్ భగీరథ నీరు సంజీవనీలా మారిన విధానాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మరోవైపు రాజకీయాలకు అతీతంగా అర్హుడైన ప్రతి ఒక్క రూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందుతున్న వాస్తవాలు కూడా నియోజకవర్గ ప్రజల మదిలో ఉన్నాయి.

### పక్కా ప్రణాళికతో పువ్వాడ ముందుకు

మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో పక్కా ప్రణాళికబద్ధంగా వ్యవహరించేందుకు భారత్ రాష్ట్ర సమితిగా ఆవిర్భవించబోతున్న తెలంగాణ రాష్ట్ర సమితి సీఎం కేసిఆర్ ఆదేశాల మేరకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గులాబీ దళం కొరటికల్ గ్రామంలో సిద్ధమైంది. ఇందులో భాగంగానే ప్రజల్లో మాస్ ఫాలోయింగ్ కలిగిన నేత మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను ఎంచుకుని ప్రచార బాధ్యతలను అప్పగించింది. బాధ్యతలు ఇవ్వడం ద్వారా పోలింగ్ తేదీ నాటికి విరామం లేకుండా ప్రచారం చేయాలని అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. దసరా పర్వదినం సందర్భంగా ఆవిర్భవించిన భారత్ రాష్ట్ర సమితి స్ఫూర్తితో గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున మునుగోడు పోరులో సత్తా చాటనున్నారు.

జాతీయ పార్టీగా అవతరించిన బీ(టీ)ఆర్ఎస్ ఏర్పాటు అనంతరం జరుగుతున్న తొలి ఎన్నికలు కావడంతో అధిష్టానం అత్యంత పకడ్బందీగా వ్యవహరిస్తోంది. భారీ మెజార్టీతో గులాబీ పార్టీ అభ్యర్థిని గెలిపించడమే ధ్యేయంగా కార్యాచరణ ప్రణాళిక అమలు కానున్నది. రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఇంటింటికెళ్లి వారి మద్దతును కూడగట్టనున్నారు.



## వాతావరణ పరిస్థితులు అనుగుణంగా పంటలు సాగు చేయాలి : ఏవో తాజుద్దీన్

**తల్లాడ అక్టోబర్ 20 విజయం న్యూస్:** తల్లాడగూడెం నరసరావుపేట గ్రామాలలో వరి మిరప పంటలను గురువారం తల్లాడ వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ అన్నారుగూడెం ఏఈఓ హసీనా పంటను పరిశీలించారు రైతులకు కావలసిన సూచనలు సలహాలు ఇచ్చారు వరి పంటలో ప్రస్తుతం ఆశిస్తున్న తెగులు గురించి వాటికి చేపట్టాల్సిన నివారణ చర్యలు తెలిపారు లో ఉన్న వరికి కావలసిన పోషకాలు అందించాలని రైతులకు సలహాలు ఇచ్చారు మిరప సాగు చేస్తున్న రైతులు ఎప్పటికప్పుడు రోగాలు బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఏవైనా తెగుళ్లు సంభవించినప్పుడు తల్లాడ వ్యవసాయ శాఖ అధికారులు సంప్రదించాలని మీకు వారందరూ అందుబాటులో ఉంటారని రైతులకు తెలియజేశారు వాతావరణ పరిస్థితులకు అనుగుణం పంటలను సాగు చేయాలని వివరించారు రైతులు కాలసాని వీరభద్రం కృష్ణ తాళ్లూరి దర్గయ్య కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## చెక్ డ్యామ్ గల గలలు

**ఏన్కూరు, అక్టోబర్ 20(విజయం న్యూస్):** మండల పరిధిలోని జన్నారం గ్రామ సమీపంలోని గిన్నెల వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ నిరంతరం గలగల పారుతున్నది. ఇల్లందు అటవీ ప్రాంతం నుంచి ఈ గిన్నెల వాగు ద్వారా నీరు ప్రవహిస్తుంది. వేసవికాలంలో సైతం ఇక్కడ చెక్ డ్యామ్ పైనుంచి నీరు ప్రవహిస్తున్నది.



భూగర్భ జలాలు పెరిగేందుకు, నీటిని నిల్వ చేసేందుకు గాను ఈ చెక్ డ్యామును నిర్మించారు. ఒకవైపు మూగజీవాలు దాహార్తిని తీర్చుకునేందుకు, మరోవైపు పంట పొలాలకు సాగు నీరు అందేవిధంగా ఈ చెక్ డ్యాం ఉపయోగపడుతుంది. చెక్ డ్యామ్ గలగలలతో ఈ ప్రాంతం చూడముచ్చటగా ఉంటుంది.

## పోడు రైతులందరికీ పట్టాలందుతాయి

- అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్, అక్టోబర్ 20(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు,ఇరవెండి గ్రామపంచాయతీ పరిధిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న పోడు భూముల సర్వే విషయంలో



ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎఫ్ఆర్సి కమిటీ వారి సహాయ సహకారాలు అందించడంతో పోడు భూముల సర్వేలో పాల్గొన్నారు. అర్హులైన రైతులందరికీ పోడు పట్టాలు అందుతాయని అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు సూచించారు. బూర్గంపాడు మండలం ఇరవెండి పంచాయతీలో కొనసాగుతున్న పోడుభూముల సర్వేను ఆయన పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. పోడు సాగు చేసుకుంటున్న వారికి హక్కు పత్రాలు అందించడంతో పాటు రైతుబంధు పథకం సైతం అందిస్తామని వివరించారు. త్వరలోనే సర్వే పూర్తవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కొర్సా లక్ష్మి,రేంజర్ ద్వాలియా, ఎంపీడీవో వివేక్ రామ్, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వలూరిపల్లి వంశీకృష్ణ,ఎస్ఆర్సి కమిటీ సభ్యులు,అటవీశాఖ అధికారులు,బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# తిరుమలయపాలెం ఆరోగ్య కేంద్రంలో సమగ్ర సర్వే

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 20 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఆరోగ్య కేంద్రాన్ని సమగ్రంగా సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ రామారావుని కలిసి ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి సమస్యలపై సర్వేఅనంతరం హాస్పిటల్ ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొర్రెపాటి రమేష్, కోలా లక్ష్మీనారాయణ, మాట్లాడుతూహాస్పిటల్ కామన్ హెల్త్ సెంటర్ సిహెచ్సి నియామకం చేసి నెలలు గడుస్తున్నా కూడా ఆస్పటల్ వైద్యులు నియమించడంలో ప్రభుత్వం చొరవ చూపటం లేదని మండల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం మండల కేంద్రంలో ఉన్నటువంటి హాస్పిటల్లో వైద్యుల కొరత చాలా తీవ్రంగా ఉన్నదని ప్రస్తుతానికి ఇద్దరు మాత్రమే డ్యూటీ చేస్తున్నారని ఒక్కరు డిప్యూటేషన్ మీద పనిచేస్తున్నారని ఇక్కడ దాదాపు 11 మంది వైద్యులు అవసరముంది అని ఈ సర్వేలో తేలటం జరిగింది అదేవిధంగా ఇద్దరు స్టాప్ నర్స్ అవసరం ఉన్నది అని తక్షణమే ఇద్దరు స్టాఫ్ నర్స్ ను కూడా కేటాయించాలని అదేవిధంగా రక్త పరీక్షల కేంద్రాన్ని విస్తృత పరిచి అన్ని టెస్టులు ఇక్కడే జరిపే విధంగా ప్రభుత్వం చర్యను చేపట్టాలని వారు



అన్నారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాముల మోహన్, రావు జిల్లా నాయకులు గుడిచుట్లా గోపి, తిమ్మిడి బద్రి, భాస్కర్, బేతంపూడి నాగరాజు,మహంకాళి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# తిరుమలాయపాలెంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**తిరుమలాయపాలెం:** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీపార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం తిరుమలాయపాలెంలో పర్యటించారు. ముజాహిదపురం, ఏనుకుంట తండా,



సోలిపురం, హలావత్ తండా, మంగ్యాతండా, పిక్యాతండా, జూ పెడ, బీరోలు, తిరుమలాయపాలెం గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ముజాహిదపురంలో ఆంజనేయస్వామి దేవాలయన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను అందజేశారు. అదేవిధంగా వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురు వ్యక్తులను పరామర్శించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆపదలో అండగా శీనన్న ఉన్నాడనే భరోసాను బాధిత కుటుంబాల్లో కల్పించారు.

**చింతకానిలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీపార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం చింతకాని మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పందిళ్లపల్లిలో కొండపురెడ్డి సురేష్ రెడ్డి ఇటీవల చనిపోగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళ్లర్పించారు. అదేవిధంగా పలు ప్రయివేటు



కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.

**ఖమ్మంలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీపార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఖమ్మం నగరంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా నగరంలోని ఎస్ఆర్ హెరీమ్స్, 42వ డివిజన్ లోని నిజాంపేట, 57వ డివిజన్ వికలాంగుల కాలనీ, 58వ డివిజన్ వివేకాంద్ నగర్, 49వ డివిజన్ ముత్యాలమ్మగుడి సెంటర్, ఇందిరానగర్ మైసమ్మతల్లి గుడి ఏరియా, గోపాలపురం తదితర ప్రాంతాలను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను అందజేశారు. అదేవిధంగా వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురు వ్యక్తులను పరామర్శించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆపదలో అండగా శీనన్న ఉన్నాడనే భరోసాను బాధిత కుటుంబాల్లో కల్పించారు.

# పప్పుల భద్రయ్య, ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

### "తమ్మినేని వీరభద్రం"



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 20 (విజయం న్యూస్):** తిరుమలయ పాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఉత్తమ కమ్యూనిస్టుగా జీవించిన పప్పుల భద్రయ్య, గ్రామంలో లో జరిగిన పప్పుల భద్రయ్య సంస్మరణ సభలో వక్తలు నున్న నాగేశ్వరరావు, బుగ్గవీటి సరళ, బండి రమేష్,షేక్.బషీరుద్దీన్, దొండేటి ఆనందరావు, పప్పుల భద్రయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, పేద ప్రజల కోసం పనిచేయాలని కమ్యూనిస్టు పార్టీ జెండాను చివరి వరకు మోయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరభద్రం కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు స్థానిక పిండిపోల్లో స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పప్పుల భద్రయ్య సంస్మరణ సభకు హాజరై తమ్మినేని వీరభద్రం ప్రసంగించారు ఈ సంస్మరణ సభకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శీను అధ్యక్ష వహించగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ దేశ రాష్ట్ర రాజకీయాలు రోజు రోజుకు మారుతున్నాయని, మారుతున్న రాజకీయాలను అర్థం చేసుకోలేక చాలామంది కార్యకర్తలు నాయకులు ఇబ్బంది పడుతున్నారని, ఆడుతున్న రాజకీయాలను సైతం అర్థం చేసుకొని చివర వరకు ఎర్రజెండా ను అంటిపెట్టుకొని ఉన్నవారే కార్యకర్తలు, నాయకులని అలా ఉన్నవారిలో పప్పుల భద్రయ్య ఒకరని నిజమైన కమ్యూనిస్టు కార్యకర్తగా జీవించారని ఆయన అన్నారు అందుకే పప్పుల భద్రయ్య ఆశయాల కోసం, ఆయన నమ్ముకున్న సిద్ధాంతం కోసం అందరం శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సంస్కరణ సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గ వీటి సరళ, సిపిఎం పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, cpm పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తిరుమలాయపాలెం మండల ఇంచార్జ్ షేక్ బషీరుద్దీన్, పార్టీ సీనియర్ నాయకులు దుండేటి ఆనందరావు, మండల నాయకులు అంగిరేకుల నరసయ్య, పద్మనాభల సుధాకర్, వేగినాటి వెంకట్రావు, కొల్లూరు నాగేశ్వరరావు, బింగి రమేష్, కొలిచలం స్వామి, వశిపొంగు వీరన్న,నేరుసుల వెంకటేశ్వర్లు, వెంకన్న, రేపాకుల వెంకన్న, వెంకటరామిరెడ్డి, గ్రామ నాయకులు రమణ బోయిన రవి, పప్పుల ఉపేందర్, చల్లా వెంకటేశ్వర్లు, పాంపాటి బాబు, చామకూరి నాగ భూషణం, వీరస్వామి, సుందరయ్య, మంగపతి, దొండేడి సుగుణమ్మ, దొండేటి నిర్మలరావు భార్య పప్పుల తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పాలెం రవీందర్ రెడ్డి

- అధ్యక్షతన కిసాన్ మోర్చా సమావేశం

**బూర్గంపహాడ్, అక్టోబర్ 20(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పాలెం రవీందర్ రెడ్డి అధ్యక్షతన కిసాన్ మోర్చా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోనేరు నాగేశ్వరరావు మాట్లాడుతూ అక్టోబర్ 15వ తారీకు నుండి ప్రధానమంత్రి కిసాన్



సామాన్ నిధి 12వ విడత దేశవ్యాప్తంగా రైతుల ఖాతాలో 16 వేల కోట్లు జమ చేయడం జరిగింది. దీపావళి ముందు రైతుల ఖాతాలో 2000 రూపాయలు జమ చేయడం రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పటం జరిగింది. రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి చిలుకూరు రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా ని అమలు చేస్తుంటే తెలంగాణలో మన కేసీఆర్ మాత్రం అసలు భీమాని రైతులకు అందకుండా చేసి రైతులను కేసీఆర్ నట్టేట ముంచిండు అని అన్నారు రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంప్లెక్స్ ఎరువులకు అనేక సబ్సిడీలు ఇచ్చి తక్కువ రేట్ కి ఎరువులు రైతులకు అందే విధంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు ఎంతో అండగా నిలబడ్డారని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు అనేక సబ్సిడీలు ఇస్తున్న కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికో రెండు సార్లు రైతుబంధు పేరు చెప్పి రైతులకు అనేక సబ్సిడీలు అందకుండా ఒక నియంతల వ్యవహరిస్తున్నాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బిజ్జం శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కైపు వెంకట్రాం రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బాలు నాయక్ శ్రీనివాస్ గౌడ్, సాయికిరణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి

- ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ శివ సతీష్, ఎంపీపీ దొడ్డ, సర్పంచ్.

**తల్లాడ అక్టోబర్ 20 విజయం న్యూస్:** తల్లాడ మండల పరిధిలో అన్నారుగూడెంలో బుధవారం రాత్రి జరిగిన ఏపీజీవీబీ తల్లాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఖాతాదారులకు అవగాహన సదస్సు డిజిటల్ లావాదేవీలు సైబర్ నేరాల గురించి తల్లాడ ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ శివ సతీష్ ఖాతాదారులకు వివరించారు ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఖాతాదారులు కూడా నకిలీ ఫోన్లు ద్వారా సైబర్ నేరగాళ్లు డబ్బును తీస్తున్నారని బ్యాంకు నుండి మేము ఫోన్ చేస్తున్నాము మీ ఏటీఎం కార్డు పిన్ నెంబర్ చెప్పండి లేదా మీ ఆధార్ కార్డు నెంబర్ చెప్పండి బ్యాంకులో ఫోన్ నెంబర్ లింకు కాలేదని రకరకాలుగా సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేస్తూ ఉన్నారని అటువంటి ఫోన్లు పట్ల జాగ్రత్త వహించాలని బ్యాంకు మేనేజర్ అన్నారు రైతులు కూడా తమ క్రాఫ్ లోను తీసుకున్న సంవత్సరంలోపు కడితే తక్కువ వడ్డీపడుతుందని చాలామంది క్రాఫ్ లోని తీసుకున్న తర్వాత మాఫీ అవుతాయి అని నమ్మకంతో ఉండి బ్యాంకు




రాకపోవడం వల్ల వడ్డీ ఎక్కువ పడుతుందని క్రాఫ్ లోన్ తీసుకున్న ప్రతి రైతు సంవత్సరానికి ఒక్కసారి వచ్చి క్రాఫ్ట్ లోన్ రెన్యువల్ చేయించుకోవాలని దాని ద్వారా రైతులకు లాభం జరుగుతుందని తెలియజేశారు.

అన్నారుగూడెం గ్రామంలో 90% పైగా ఖాతాదారులు తల్లాడ ఏపీజీవీబీ లో ఖాతాలు ఉన్న అందరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి జీవన్ సురక్ష ఇన్సూరెన్స్ చేరారని స్థానిక అన్నారు గూడెంలో బ్యాంకు మిత్ర గా పనిచేస్తున్న తాళ్లూరి వెంకటరమణ ద్వారా ఇన్సూరెన్స్‌ను అందరూ తీసుకోవాలని సూచించారు. ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యాంకుల అందిస్తున్న అన్ని రకాల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకులో నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ...

- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి...
- దేశంలోనే సీఎం కేసీఆర్ ఎదురులేని శక్తి....
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు...




**మణుగూరు, అక్టోబర్ 20 (విజయం న్యూస్):** గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు బూర్గంపాడు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా




అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం నాడు ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు బీఆర్ఎస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రతి ఒక్క కార్యకర్తకు %దీ=నా% పార్టీ జెండాతోనే శ్రీరామరక్ష అని అన్నారు, శ్రమించి పనిచేసే ప్రతి కార్యకర్తకి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు, రాష్ట్ర ప్రయోజనాల కోసం, ప్రజా సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ గారు, అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలన్ని అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు తమ పాలన సాగిస్తున్నామని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాజకీయాల కతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందించి అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో సంపన్న వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు, రాష్ట్ర సర్వముఖ అభివృద్ధితో భవిష్య తరాలకు మేలు జరిగేలా సీఎం కేసీఆర్ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, ఆసరా పెన్షన్ రైతుల కోసం, రైతుబంధు, రైతు బీమా 24 గంటలు ఉచిత కరెంటు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ వంటి పథకాలను అర్హులైన ప్రజలకు అందిస్తున్నారని అన్నారు, పార్టీ బలోపేతానికి నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని చెప్పారు, తప్పకుండా మళ్లీ మన ప్రభుత్వం వచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలన్నారు, ఏజెన్సీ ప్రాంతాలలో ఎంతో మంది నిరుపేదలు పోడు భూముల వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఎన్నికల్లో మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పోడు భూములకు పట్టాలు ఇవ్వడానికి సర్వే చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు పోడు భూములు పట్టాలు వస్తాయని ఎవరూ బాధపడొద్దు అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అందేలా చూడాలని పార్టీ శ్రేణులకు సూచించారు, కొన్ని పార్టీలు అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు తెలంగాణ అభివృద్ధిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని రానున్న రోజులలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేకుండా విజయం హ్యా ట్రిక్ కొడుతుందని అన్నారు.

## కుల మతాలు తేడా లేకుండా అర్హులైన వారికి పోడు పట్టా ఇప్పించాలి

- హరితహారంలో అర్హులైన పోడు సాగుదారులకు అన్యాయం జరిగింది.
- గతంలో పెండింగ్ లో ఉన్న 2006 అటవీ హక్కుల దరఖాస్తు దారులకు కూడా పట్టాలు ఇవ్వాలి.
- ఎఫ్ ఆర్ సి కమిటీ లో దరఖాస్తు చేసుకున్న నాటికి సాగులో ఉన్న పోడుభూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలి.
- సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోరా రవి.



**మణుగూరు అక్టోబర్ 20( విజయం న్యూస్):** పోడు భూముల సర్వే సమగ్రంగా నిర్వహించి ఎఫ్ ఆర్ సి కమిటీలలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన గిరిజన, గిరిజనేతర పేదలందరికీ పట్టా హక్కులు కల్పించాలని గతంలో పెండింగ్ లో ఉన్న 2006 అటవీ హక్కుల దరఖాస్తుదారులకు కూడా పట్టాలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా న్యూడెమోక్రసీ ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో మణుగూరు తహసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యదర్శి మోరా రవి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సమస్య పరిష్కారానికి చేపట్టిన చర్యలు గతంలో ఉన్న 1/70, పిసా, 2006 అటవీ హక్కుల చట్టం తో పాటు ఆదివాసీ చట్టాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. పోడు భూముల సమస్య పరిష్కారానికి ఎఫ్ ఆర్ సి కమిటీకి దరఖాస్తు చేసుకున్న నాటికి సాగులో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ముఖ్యంగా గతంలో పెండింగ్ లో ఉన్న 2006 అటవీ హక్కుల దరఖాస్తు చేసుకుని ఆనాటికే సాగులో ఉన్న అనేకమంది పోడు సాగుదారుల భూములను హరితహారం పేరుతో ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అన్యాయం చేసిందని అన్నారు. పెండింగులో ఉన్న 2006 అటవీ హక్కుల దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని వాటికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోడు భూముల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోడు భూముల సర్వే సమగ్రంగా నిర్వహించాలని, లేదంటే అర్హులైన పోడు సాగుదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. పోడు వివాదం కొన్ని ప్రాంతాల్లో గిరిజన, గిరిజనేతర పేదల మధ్య కొంత అభద్రతా భావాన్ని నెలకొల్పే విధంగా ఉన్నదని. కులాల మధ్య భేదాలు చూపకుండా పేద, ధనిక తేడాలను చూడాలని, తాతల, తండ్రుల కాలం నుండి పోడు సాగు చేసుకుని జీవిస్తున్న. గిరిజనేతర పేదలకు కూడా భూమిపై హక్కులు కల్పించాలని.. రాజకీయ, ధన బలంతో, బినామీ పేర్లతో పదుల ,వందల సంఖ్యలో పోడుభూమి ఆక్రమించుకున్న ధని కులను వెంటనే తొలగించి, ఆ భూమిని సర్వే చేసి ఆదివాసి పేదలకు పట్టా హక్కులు కల్పించాలని అన్నారు. ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా సర్వే నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చిన ప్రతినిధి బృందంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు బండ్ల వెంకటేశ్వర్లు, దుర్గయ్య, నాగేశ్వరరావు, వెంకన్న, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల తగ్గింపును నిరసిస్తూ కట్టెలపొయ్యితో నిరసన

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 20 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో పి ఓ డబ్ల్యు వినూత్న కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లను ఇచ్చే ఆలోచనను రద్దు చేసుకోవాలని కుటుంబానికి సరిపడా గ్యాస్ను సబ్సిడీ ఇవ్వాలని పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని పి ఓ డబ్ల్యు పిండిప్రోలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వినూత్నంగా కట్టెల పొయ్యి, ఖాళీ గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలుపుతూ కార్యక్రమంనిర్వహించారు ఈ సంద ర్భంగా, పి ఓ డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ శిరోమణి పాల్గొని ప్రసంగిస్తూ, ఒక ప్రక్క గ్యాస్ ధరలు పెంచి, మరోప్రక్క గ్యాస్ సిలిండర్లను తగ్గించి ఇచ్చి, స్టార్ హోటల్స్, కంపెనీలకు సప్లయ్ చేసి, కోట్లు గటించాలని యోచించడం దుర్మార్గమని విమర్శించారు కార్పొరేట్ వర్గాలు చెప్పిందే మోదీ చేయడం ప్రజాస్వామ్యంని కూనీ చేయడమేనని ఆమె విమర్శించారు కుటుంబానికి మూడు సిలిండర్లిచ్చే ఆలోచనను విరమించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి సరోజినీ, రాయిండ్ల వెంకటమ్మ,, కలపాల జయమ్మ, పి. కల్పన తదితరులు పాల్గొన్నారు

